APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | మంగళవారం | 18-03-2025 | సంపుటి : 15 | సంచిక : 234 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి




అనంతపురంలో గౌతు లచ్చన్న విగ్రహం పెట్టాల్సిందే 2లో



ఉగ్రవాదంపై ఉమ్మడి పోరు 2లో

## బీసీ, ఎస్సీ బిల్లులపై కలిసి పోరాడుదాం

- విపక్షాలకు సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు
- అసెంబ్లీలో బీసీ, ఎస్సీ రిజర్వేషన్ల బిల్లులకు ఆమోదం
- కేంద్రంపై ఒత్తిడి తీసుకొద్దామని విజ్ఞప్తి
- అందుకు తానే నాయకత్వం వహిస్తానన్న ముఖ్యమంత్రి
- ప్రభుత్వానికి మద్దతు ప్రకటించిన బీఆర్ఎస్, బీజేపీ



**హైదరాబాద్ - నీలగిరివార్త :** రిజర్వేషన్ల సాధనకు తాను నాయకత్వం వహిస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కలిసి కట్టుగా అందరం ప్రధాని మోదీ వద్దకు వెళ్దామని ఆయన అన్ని పార్టీలకు పిలుపు నిచ్చారు. అసెంబ్లీలో బిసి, ఎస్సీ రిజర్వేషన్లపై చర్చ సందర్భంగా సిఎం మాట్లాడారు. ఆ క్రమంలో ప్రధాని మోదీ అపాయింట్‌మెంట్ ఇప్పించాలని కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఆ క్రమంలో తాము రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ సైతం తీసుకుంటామన్నారు. ఇక బీఆర్ఎస్ అధ్యక్షుడు, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ సైతం కలిసి రావాలని కోరుతున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. వివాదాలకు తావు లేకుండా బలహీన వర్గాలకు న్యాయం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. అసెంబ్లీలో ఆమోదానికి బీసీ రిజర్వేషన్ బిల్లు వచ్చింది. ఈ బిల్లు ఆమోదం కోసం చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 42 శాతానికి బీసీ రిజర్వేషన్లు పెంచాలని నిర్ణయించి.. ఈ బిల్లు పెట్టామని పేర్కొన్నారు. అలాగే రాజకీయంగానూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామన్నారు. బీసీలకు రిజర్వేషన్లపై పార్టీలకతీతంగా ఐక్యంగా ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 1979లోనే ఈ రిజర్వేషన్ల కోసం మండల్ కమిషన్ వేశారని గుర్తు చేశారు. మండల్ కమిషన్‌తోనే బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత అని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ శాసనభలో కీలక బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. రాష్ట్రంలో సామాజిక వర్గాల సంక్షేమాన్ని కాంక్షిస్తూ ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో పాటు-దేవాదాయ చట్ట సవరణ బిల్లులను ప్రభుత్వం సభ ముందుకు తీసుకొచ్చింది. బీసీ రిజర్వేషన్ల బిల్లుకు భారాస సంపూర్ణ మద్దతు ఇస్తుందని మాజీ మంత్రి, ఆ పార్టీ ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. బీసీలకు విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చినప్పుడు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల ఫలాలు అందినప్పుడే బీసీలు సంతోషిస్తారని అన్నారు. ఈ అంశంపై శాసనసభలో ఏకగ్రీవ తీర్మానానికి, పార్లమెంట్‌లో పోరాటానికి భారాస కలిసి వస్తుందన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ఏకగ్రీవంగా మద్దతు తెలుపుతూ ఓటేస్తామని చెప్పారు. బిల్లుపై రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో ఒత్తిడి తీసుకురావాలని హరీశ్‌రావు కోరారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును మంత్రి దామోదర రాజనర్సింహ, బీసీ రిజర్వేషన్ల బిల్లును మంత్రి పొన్నం ప్రభాకర్ సభలో ప్రవేశపెట్టారు. దేవాదాయ చట్టసవరణ బిల్లును మంత్రి కొండా సురేఖ

మిగతా 2వ పేజీలో...

### పురుడు పోసుకున్న రాజీవ్ యువవికాసం

- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగులకు రుణాలు
- సబ్సిడీ ద్వారా రుణాలు అందచేత
- లాంఛనంగా ప్రారంభించిన సిఎం రేవంత్

2లో

### తెలుగు వర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు

- పొట్టి శ్రీరాములు త్యాగాలను ఎన్నటికీ మరువం
- కొందరు ప్రజల్లో అపోహలు కలిగించేలా కుట్రలు
- ఇదివరకు పలు సంస్థలకు పేర్లను మార్చిన సందర్భాలున్నాయి
- అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి



### బీసీ బిల్లుకు బీఆర్ఎస్ మద్దతు

- ఆ మూడు అమలు చేయాలని డిమాండ్
- బిల్లును మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నాం
- అసెంబ్లీ వేదికగా హరీష్‌రావు
- ఆ మూడు అంశాలను బడ్జెట్‌లో చేర్చాలి
- ఇచ్చిన మాట ప్రకారం బీసీ సబ్‌ప్లాన్‌ను చేర్చండి
- బడ్జెట్లో రూ.20వేల కోట్ల నిధులు పెట్టాలి
- ప్రభుత్వ కాంట్రాక్టుల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి
- విద్యా, ఉద్యోగాలు, అన్ని రాజకీయ పదవుల్లో బీసీలకు 42% రిజర్వేషన్

2లో



### బిసిలకు అన్ని రంగాల్లో న్యాయం జరగాల్సిందే

- వారికి రాజ్యాంగ పరంగా హక్కులు దక్కాలి
- బిసి బిల్లుకు మద్దతు తెలిపిన బిజెపి

2లో

## తెలంగాణలో పిచ్చోడి పాలన

- మాపై నిందలు మోపినప్పుడు మేం ఎన్నో బాధలు పడ్డాం..
- మాకు కుటుంబాలు ఉన్నాయ్.. వారు గతంలో ఎన్నో బాధలు పడ్డారు
- రెవెన్యూను సాధించడంలో రేవంత్‌రెడ్డి ఘోర విఫలం
- రేవంత్‌రెడ్డి భాష జుగుప్సాకరం
- అసెంబ్లీలో కేటీఆర్ ఫైర్



**హైదరాబాద్- నీలగిరివార్త :** గతంలో రేవంత్‌రెడ్డి తన పట్ల చేసిన వ్యాఖ్యలపై మా కుటుంబాలు ఎంతగానో బాధపడ్డాయని, మాకు కుటుంబాలు ఉన్నాయనే విషయాన్ని మరిచి ఎన్నోసార్లూ ఇష్టారీతిన విషయాన్ని మాజీమంత్రి కేటీఆర్ గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రం పిచ్చోడి చేతిలో రాయి మాదిరి తయారైందని ఘాటువ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో నిర్వహించి చిట్‌చాట్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి టార్గెట్‌గా పలు కామెంట్స్ చేశారు. రేవంత్ రెడ్డి అప్రూవర్‌గా మారి.. తన పాలన అట్టర్ ఫ్లాప్ అని తానే చెప్పారన్నారు. 71 వేల కోట్లు రెవెన్యూ తీసుకురాలేమని రేవంత్ ఒప్పుకున్నారన్నారు. 2014లో రేవంత్ లాంటి మూర్ఖుడు సీఎం అయి ఉంటే.. తెలంగాణ వెనక్కి పోతుందన్న సమైఖ్యాంధ్రనేతల మాటలు నిజం అయ్యేవన్నారు. 'కుటుంబాలు మాకు లేవా.. పిల్లలు మాకు లేరా? రేవంత్‌కే ఉన్నారా? నాకు అడ్డమైనవారితో లింకులు పెట్టిన నాడు.. మా కుటుంబాలు బాధ పడలేదా? ఢిల్లీలో రేవంత్ రెడ్డి

మిగతా 2వ పేజీలో...

## కేటీఆర్‌తో తీన్మార్ మల్లన్న భేటీ


- బీసీ బిల్లుకు మద్దతివ్వాలని విజ్ఞప్తి
- ఢిల్లీలో ధర్నాకు అండగా నిలవాలని వినతి



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :** తెలంగాణ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో ఓ కీలక పరిణామం చోటు చేసుకుంది. కాంగ్రెస్ బహిష్కృత నేత, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న , బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో అసెంబ్లీలోని ఎల్పీలో భేటీఅయ్యారు. కాగా సోమవారం అసెంబ్లీలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బిల్లుపై చర్చించినట్లు తెలుస్తోంది. అలాగే అసెంబ్లీలో బీసీ బిల్లును ప్రవేశపెట్టిన తర్వాత సీఎం రేవంత్ రెడ్డిని నిలదీయడానికి తనకు మద్దతివ్వాలని ఎమ్మెల్సీ మల్లన్న, కేటీఆర్‌ను కోరారు. బీసీ బిల్లుకు కేంద్రం చట్టబద్ధత కల్పించేలా ఢిల్లీ వేదికగా తాము చేయబోయే ధర్నాకు మద్దతు ఇవ్వాల్సిందిగా తీన్మార్ మల్లన్న బీఆర్ఎస్ పార్టీని కోరారు. కాగా ఎమ్మెల్సీ ఎన్నికలు ముందు మల్లన్న ఓ వర్గం నేతలపై తీవ్రస్థాయి వ్యాఖ్యలు చేశారు. దీంతో కాంగ్రెస్ పార్టీ నేతలు ఆ పార్టీ హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లగా పార్టీ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరించినందుకు మల్లన్నను కాంగ్రెస్ పార్టీ నుంచి తొలగిస్తూ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే! తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీ

## విదేశీ విద్యా పథకంతో 1913 మందికి లబ్ధి

- కలుషిత ఆహారంపై చర్యలు తీసుకుంటున్నాం
- డైట్ చార్జీలు 40శాతం, కాస్మెటిక్ చార్జీలు 212శాతం పెంచాం!
- అసెంబ్లీలో మంత్రి సీతక్క వెల్లడి



**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :** విదేశీ విద్యా పథకం కింద 1913 మంది విద్యార్థులు చదువుతున్నారని ఈ పథకానికి గత బకాయిలతో కలిసి రూ. 167 కోట్లు చెల్లించామని మంత్రి సీతక్కచెప్పారు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 210 మంది ఎస్సీలు, 100 మంది ఎస్టీలు, 300 మంది బీసీ, 500 మంది మైనార్టీ విద్యార్థులు ఎంపిక అయ్యారని వెల్లడించారు. విదేశీ విద్యా పథకం కింద మొత్తం 1,110 మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు. సోమవారం శాసనసభలో ప్రశ్నోత్తరాలసమయంలో మాట్లాడిన సీతక్క విదేశీ విద్యా పథకాన్ని రాజకీయం చేయాలనేది బీఆర్ఎస్ సభ్యుడు గంగుల కమలాకర్ తపన అని విమర్శించారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడే నాటికి పోస్టు మెట్రిక్ స్కాలర్ షిప్ బకాయిలు రూ. 4332 కోట్లు ఉన్నాయన్నారు. ఇందిరమ్మరాజ్యంలో ప్రజా ప్రభుత్వం లో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మెటిక్ చార్జీలు 212 శాతం పెంచామన్నారు విద్యార్థుల దేశ మానవ వనరులు అని అందుకే మా ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని చెప్పారు. కలుషిత ఆహారంపై చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఐఏఎస్ ఆఫీసర్లు, మంత్రులు, ఎమ్మెల్యేలు హాస్టల్స్ బస చేస్తున్నారని చెప్పారు. మంచి విద్యతో పాటు

మిగతా 2వ పేజీలో...

## డీ లిమిటిటేషన్‌పై ఉమ్మడి పోరు

- కలసికట్టుగా ముందుకు సాగాలని నిర్ణయం
- అఖిలపక్ష భేటీలో ప్రభుత్వం వెల్లడి
- సమావేశానికి బిజెపి, బిఆర్ఎస్ దూరం



**హైదరాబాద్ - నీలగిరివార్త :** డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా కేంద్రంపై పోరుకు దక్షిణాది రాష్ట్రాలు సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే తమిళనాడు కేంద్రంలోని మోడీ సర్కార్‌పై యుద్ధం ప్రకటించింది. డీలిమిటేషన్ విషయంలో తమిళనాడు బాటలోనే తెలంగాణ వెళ్తోంది. ఈ క్రమంలోనే నియోజకవర్గాల పునర్విభజన విషయంలో కేంద్ర నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్రంలోని అన్ని పార్టీలను ఏకంగా చేసేందుకు కాంగ్రెస్ పావులు కదుపుతోంది. ఈ మేరకు కాంగ్రెస్ సోమవారం అఖిల పక్ష సమావేశం నిర్వహించింది. డిప్యూటీ-సీఎం భట్టి, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జానారెడ్డి అధ్యక్షతన అసెంబ్లీ కమిటీ హాల్‌లో అఖిల పక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ప్రధాన ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్, బీజేపీ దూరంగా ఉన్నాయి. ఈ రెండు పార్టీ తరుపున ఎవరూ సమావేశానికి హాజరు కాలేదు. సీపీఐ, సీపీఎం, ఎంఐఎం ప్రతినిధులు ఈ భేటీలో పాల్గొన్నారు. ఈ సంద్భరంగా డీలిమిటేషన్‌పై చర్చించారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణా భారత్ కు జరిగే అన్యాయం.. ఈ విషయంలో కేంద్రంపై ఏ విధంగా ఒత్తిడి తీసుకురావాలనే అంశాలపై ప్రధానంగా చర్చ చేసినట్లు తెలిసింది. ఈ సమావేశం అనంతరం జానారెడ్డి మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డీలిమిటెషన్‌పై ఉన్న ఆందోళనను అన్ని పార్టీలతో చర్చించి అభిప్రాయాలు తెలుసుకున్నామని అన్నారు. అన్ని పార్టీల

మిగతా 2వ పేజీలో...

## అసెంబ్లీ ముట్టడికి బీఆర్ఎస్వీ యత్నం

- విద్యారంగంలో సమస్యల పరిష్కారానికి డిమాండ్
- విద్యాశాఖకు మంత్రి లేకపోవడం సిగ్గుచేటన్న నేతలు
- అడ్డుకున్న పోలీసులు.. పలువురు అరెస్ట్



**బ్యూరోఛీఫ్ - నీలగిరివార్త :** విద్యారంగంలో పేరుకుపోయిన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వీ నాయకులు సోమవారం తెలంగాణ అసెంబ్లీని ముట్టడించారు. ఈ నేపథ్యంలో వారంతా అసెంబ్లీ లోపలికి దూసుకెళ్లేందుకు యత్నించారు. దీంతో అక్కడే ఉన్న పోలీసులు ఆందోళనకారులను అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ నేతలు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా

మిగతా 2వ పేజీలో...



### గ్రీన్‌కార్డ్ హోల్డర్లకు వేధింపులు


- ఎయిర్‌పోర్టులో నిర్బంధిస్తున్న యూఎస్ అధికారులు

**వాషింగ్టన్ :** డోనాల్డ్ ట్రంప్ అధ్యక్ష పగ్గాలు చేపట్టాక అమెరికాలో ఉన్న వలసదారుల కు చుక్కలు చూపిస్తున్నారు.అమెరికా ఫస్ట్ అన్న నినాదంతో అధికారంలోకి వచ్చిన ట్రంప్.. ఆ దిశగా వేగంగా అడుగులేస్తున్నారు. అక్రమ వలసదారులను యుద్ధప్రాతిపదికన తరిమేసిన ట్రంప్ ఇప్పుడు సీనియర్ గ్రీన్ కార్డ్ హోల్డర్స్ పై ఫోకస్ పెట్టినట్లు

మిగతా 2వ పేజీలో...

## వైఎస్సార్ జిల్లా ఇక వైఎస్సార్ కడప

- ఎస్సీ వర్గీకరణ బిల్లుకు కేబినేట్ ఆమోదం
- ప్రైవేట్ వర్సిటీ చట్టసవరణ బిల్లుకు ఆమద ముద్ర
- కేబినేట్ భేటీ అనంతరం బాబుతో పవన్ కళ్యాణ్ సమావేశం




**అమరావతి- నీలగిరివార్త :** వైఎస్ఆర్ జిల్లా పేరు మార్పుపై చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై వైఎస్ఆర్ కడపగా జిల్లా పేరు మార్చాలని నిర్ణయించింది. సోమవారం అమరావతిలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వైఎస్ఆర్ జిల్లాకు కడప పేరు కలుపుతూ కెబినెట్ నిర్ణయం తీసుకుంది. దీంతో ఇకపై వైఎస్ఆర్ జిల్లాను వైఎస్ఆర్ కడప జిల్లాగా పరిగణించనున్నారు. గతంలో వైఎస్ఆర్ కడప జిల్లా పేరు ఉండేది. అయితే గత వైసీపీ ప్రభుత్వం జిల్లా పేరులోని కడప తొలగించింది. దీంతో నాటి నుంచి వైఎస్ఆర్ జిల్లాగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ప్రధానంగా ఎస్సీ వర్గీకరణ బిల్లుపై మంత్రులతో సీఎం చంద్రబాబు మాట్లాడారు. మంత్రులతో మాట్లాడిన అనంతరం ఎస్సీ వర్గీకరణ బిల్లుపై కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రాజీవ్ రంజన్ మిశ్రా ఇచ్చిన

మిగతా 2వ పేజీలో...

## ఎపి సమగ్రాభివృద్ధికి విజన్ డాక్యుమెంట్

- 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమి
- స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్‌ను రూపొందించాం
- అసెంబ్లీలో విజన్ డాక్యుమెంట్ చర్చపై సీఎం చంద్రబాబునాయుడు



**అమరావతి- నీలగిరివార్త :** గత వైసీపీ పాలన కారణంగా ధ్వంసమైన రాష్ట్రాన్ని మళ్లీ ట్రాక్‌లో పెట్టగలిగామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అయితే రాష్ట్ర భవిష్యత్తు కోసం దూర దృష్టితో ఆలోచించి ప్రణాళికలు రూపొందించుకోవాల్సి ఉందని ఆయన పేర్కొన్నారు. సోమవారం అసెంబ్లీలో విజన్ డాక్యుమెంట్ 2047పై లఘు చర్చ జరిగింది. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. అలాగే రూ. 308 లక్షల కోట్ల రాష్ట్ర స్థూల ఉత్పత్తి సాధించేలా ప్రణాళికలు తయారు చేశామన్నారు. 1990లలో సమైక్య ఆంధ్రప్రదేశ్ కోసం విజన్ 2020 తీసుకు వచ్చామని గుర్తు చేశారు. తద్వారా నాడు చెప్పిన దాని కంటే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు అధిక ప్రయోజనమే కలిగిందని తెలిపారు.అయితే 2047 వికసిత్ భారత్‌ను ప్రధాని నరేంద్ర మోదీ అమలు చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్‌ని కూడా అభివృద్ధి దిశగా అడుగులు వేసేందుకు స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్‌ను రూపొందించామని చెప్పారు. అందులో ఎమ్మెల్యేలను సైతం భాగస్వాములుగా చేస్తూ నియోజకవర్గ విజన్ డాక్యుమెంట్‌ను రూపొందించామని వివరించారు.ఇక ప్రతి ఏటా రూ. 15 శాతం వృద్ధి రేటు-తో రూ. 55 లక్షల తలసరి ఆదాయం సాధించేలా విజన్ డాక్యుమెంట్ రూపొందించామని వివరించారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 17.11 శాతం మేర వృద్ధి రేటు-సాధించేలా లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. మొత్తంగా జీఎస్టీపీ రూ. 18,65,704 కోట్ల మేర.. తలసరి ఆదాయం రూ. 3.47 లక్షల లక్ష్యంగా పని చేస్తున్నామని చెప్పారు. 2014-19 కన్నా 1.5 శాతం అదనంగా పెరుగుదల ఉండాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచి కొత్త ఆర్థిక సంవత్సరం

మిగతా 2వ పేజీలో...

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు మంగళవారం 18-3-2025 03



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను జయప్రదం చేయండి

### ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండు పోగుల నేపాల్



నీలగిరి వార్త

మంత్రాలయం నియోజవర్గం లో ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్134 వ జయంతి వేడుకలను జయప్రదం చేయండి.ఈ సందర్భంగా ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు యెబు, దావీదు,అనీల్,నాతానియేల్,ఇశ్రాయిల్, అనంద్,బబ్లు, అబ్రాహాము, బాలు,మరియు ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గుండు పోగుల నేపాల్, మాట్లాడుతూ ప్రజాసంఘాలను కలుపుకొని అంగరంగ వైభవంగా జరగబోతున్న భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా మంత్రాలయంలో ప్రతి ఒక్కరూ ఆహ్వానితులే ఎమ్మార్వో ఆఫీస్ పక్కన సభ స్థలం ఏర్పాటు చేసి వృద్ధులకు, వితంతువులకు వస్త్రాలు దానం చేసే కార్యక్రమం కూడా చేస్తామని వారు తెలియజేశారు.మరియు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ప్రతి ఒక్కరు సహకరించి భారీ ఎత్తు తరలి రావాలని వారు విజ్ఞప్తి తెలియజేశారు.

# ఎస్సీ వర్గీకరణకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం పట్ల హర్షం



ఎమ్మిగనూరు నీలిగిరి వార్త

షెడ్యూల్డ్ కులాల ఉమ్మడి రిజర్వేషన్లలో ఏబిసిడి వర్గీకరణను సమర్థిస్తూ గత ఏడాది సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన నేపథ్యంలో... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌ శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ఎస్సీ వర్గీకరణ అమలకు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రాను ఏకసభ్య కమిషన్ ను నియమించి కమిషన్ నివేదికను సమర్పించిన అనంతరం నేడు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం లో ఆమోదం తెలుపుతూ నిర్ణయం తీసుకోవడం పట్ల ఎమ్మిగనూరు టిడిపి నాయకులు కదిరికోట ఆదెన్న హర్షం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ... మొదటినుండి ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి అండగా ఉండడమే కాకుండా 2000- 2004 మొదటి దశగా నాలుగేళ్లు, నేడు రెండవ దశగా వర్గీకరణ అమలు దిశగా పయనించిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడేనని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ ద్వారానే ఎస్సీ 59 ఉపకులాలకు సామాజిక న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. చంద్రబాబుకు మాదిగలు ఇతర ఎస్సి ఉప కులాలు రుణపడి ఉంటారని పేర్కొన్నారు.

# అట్టహాసంగా శ్రీ సీతా లక్ష్మణ సహిత పట్టాభి రామస్వామి విగ్రహ ప్రతిష్ట...

### భక్తి శ్రద్ధలతో తిలకించిన భక్తులు ...

### అలరించిన కోలాటాలూ... కులుకు భజనలు



పెద్దగూడెం, మార్చి 17,నీలగిరివార్త : ప్రకాశం జిల్లా కంభం మండలం పెద్దగూడెం గ్రామంలో సోమవారం శ్రీ సీతా లక్ష్మణ సహిత పట్టాభి రామస్వామి విగ్రహ ప్రతిష్ట వేలాది మంది రామ భక్తుల కీర్తనలు, అర్చకుల వేద మంత్రాలు, వాయిద్య కళాకారుల సరిగమల మధ్య అంగరంగ వైభవంగా జరిగిందని ఆలయ కమిటీ ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 15 నుంచి మార్చి 17 వరకు వివిధ రకాల పూజలు, భజనలు, కొలాటాలు, కీర్తనలు, పలురకాల కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని కార్యక్రమాలలో భక్తి శ్రద్దలతో విరివిగా మూడు రోజులు భక్తులు పాల్గొన్నారని తెలి పారు. పసుపుల సత్యనారాయణ, ధర్మపత్ని చెన్నమ్మల సహకారంతో మూడు రోజులు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.శనివారం రాత్రి 7 గంటలకు, ఆదివారం రాత్రి 7 గంటలకు శ్రీ వెంకటేశ్వర కోలాట బృందం వారిచే కులుకు భజన, కోలాటం భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. సోమవారం పాట కచేరి లో భక్తులు ఉత్సాహంగా రామ కీర్తనలతో, భజనల తో ఆ ప్రదేశం మారుమ్రోగింది.

# దేవరకొండ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నీటి సౌకర్యం కొరకు బోరు

### నీటి సౌకర్యం కోసం బోరును వేయించిన సూపర్డెంట్ డాక్టర్ పి రవి ప్రకాష్



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వేసవి కాలంలో నీటి సమస్యలను అధిగమించడం కోసం సోమవారం ఆస్పత్రిలో బోరు వేయడం జరిగిందని ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ బి రవి ప్రకాష్ తెలిపారు. బోరు సమృద్ధిగా పోస్తుందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బోరును మంజూరు చేయించుకొని నీటి సమస్యను అధిగమిస్తామని తెలిపారు. మంజూరు ఇచ్చిన కలెక్టర్కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

# పురాతన ఆలయాలకు మరో కొత్త అధ్యాయనం: రేవూరి ప్రకాష్ రెడ్డి

కూకట్ పల్లి మార్చి17 నీలగిరి వార్త



నడికూడామండలం గ్రామం నార్లాపూర్ లో ఉన్న పురాతన శివాలయా నికి నిర్మాణం గురించి రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు దేవదాయ శాఖ ఇంజనీరింగ్ అధికారులు వచ్చి స్థల పరిక ప్రాంతాలు ఎస్టిమేట్ వేసి రాయడం జరిగినది గత ఎన్నో సంవత్సరాల నుండి శివాలయ పున నిర్మాణం కోసం ఎదురుచూస్తున్నామని కాంగ్రెస్ పార్టీ గ్రామఅధ్యక్షుడు ఓరుగంటి రాజయ్య అన్నారు.పరకాల బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని నడికుడ మండల్ సమన్వయ కమిటీ సభ్యుడు పెద్దవేన రవీందర్ ఓనగాని సంతోష్ కొమురవెల్లి సదానందం బండ శ్రీనివాస్ బైరగోని రాజేందర్ భోగి నాగరాజ్ బండరాం ప్రసాద్ కొమురవెల్లి వీరేశలింగందేశెట్టి రమ బండ ప్రమీల రాజేశ్వరి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నింగికెగిరి నక్షత్రాల్లో కలిసిపోయిన కల్పనా చావ్లా....

### మార్చి 17 అంతరిక్షంలో అడుగుపెట్టిన తొలి భారతీయ శాస్త్రవేత్త కల్పనా చావ్లా జయంతి





కూకట్ పల్లి మార్చి17 నీలగిరి వార్త

అంతరిక్షంలో అడుగు పెట్టిన తొలి భారతీయురాలు కల్పనా చావ్లా 1962 మార్చి 17న హర్యానాలోని కర్నాల్లో జన్మించారు. అయితే ఆమె పాఠశాలలో చేరినప్పుడు రికార్డుల ప్రకారం అధికార జన్మదినం జూలై 1వ తేదీ 1961కి మార్చారు. తండ్రి బనారసీలాల్ చావ్లా .సోదరుడు సంజయ్ చావ్లా కమర్షియల్ పైలట్ కావాలని కలలు కనేవాడు. తన గదిలో విమానాల బొమ్మలుంచేవాడు. అవి కల్పనలో స్ఫూర్తిని రగిలించాయి.చిన్న వయస్సు నుండే కల్పన విమానాల పట్ల ఆకర్షితురాలయ్యారు. ఆమె పంజాబ్ ఇంజనీరింగ్ కాలేజీ నుంచి ఏరోనాటికల్ ఇంజనీరింగ్లో డిగ్రీ పొందారు.1982 లో ఈమె అమెరికా వెళ్లి అక్కడ "ఏరోస్పేస్ ఇంజనీరింగ్" లో మాస్టర్ అఫ్ సైన్సు డిగ్రీని, అర్లింగ్టన్ లో ఉన్న టెక్సాస్ విశ్వవిద్యాలయం నుంచి 1984 లో పొందారు.1986 లో, చావ్లా రెండవ మాస్టర్ అఫ్ సైన్సు డిగ్రీని మరియు ఏరోస్పేస్ ఇంజనీరింగ్ లో పిహెచ్ .డి ని బౌల్డర్ లో ఉన్న కోలోరాడో విశ్వవిద్యాలయం నుంచి పొందారు.ఆమె 1983 లో విమానయాన శిక్షకుడు మరియు విమాన చోదక శాస్త్ర రచయిత ఐన జీన్-పియర్ హారిసన్ ను వివాహం చేసుకున్నారు.16 జనవరి 2003న, కల్పన నాసా స్పేస్ షటిల్ కొలంబియా స్పేస్ షటిల్ నుంచి అంతరిక్షంలోకి వెళ్లింది. కానీ ఆమె మళ్లీ భూమికి తిరిగి రాలేక పోయింది. అంతరిక్షం లోకి వెళ్ళే ముందు కల్పనా చావ్లా విలేకరులతో మాట్లాడారు. "భారతదేశంలో మొట్టమొదటి విమానాన్ని నడిపిన జె.ఆర్.డి.టాటా యే నాకు స్ఫూర్తి, అందుకనే ఏరోనాటిక్స్ ఇంజనీరింగ్ ను కెరీర్ గా తీసుకున్నా" అని చెప్పారు. భారత మహిళలకు మీరిచ్చే సందేశమేమిటని అడిగితే "ఏదో ఒకటి చేయండి, కానీ దాన్ని మీరు మనఃస్ఫూర్తిగా చేయాలనుకోవాలి. ఎందుకంటే ఏదైనా పనిని కేవలం ఒక లక్ష్యం కోసం చేయడం కాక, దానిలో లీనమై అనుభవించాలి" అని చెప్పారు.మిషన్ ప్రారంభానికి ముందే ఇది చాలా రిస్క్ తో కూడుకున్న యాత్ర, తిరిగి రాలేకపోవచ్చు' అని నాసా హెచ్చరిస్తే 'అంతరిక్షంలో మరణించాలన్న నా కోరిక ఆ విధంగా తీరుతుంది కదా' అంటూ నవ్వింది కల్పానా చావ్లా. మరోసారి అవకాశం వస్తుందో, రాదో అనుకుంటున్న సమయంలో నాసా నుండి స్పేస్ వెళతావా అంటూ ఫోన్ రావడం, ఆమె అంగీకరించటం జరిగింది. రెండవ సారి అంతరిక్ష యాత్రను విజయవంతంగా ముగించుకుని తిరిగి వస్తుండగా 2003 ఫిబ్రవరి 1 న కొలంబియా వ్యోమనౌక కూలిపోవడంతో ఆమెతోపాటు మరో ఆరుగురు వ్యోమగాములు ప్రాణాలు కోల్పోయారు.భారతీయ అంతరిక్ష పరిశోధన కేంద్రం 2003లో ప్రయోగించిన మెట్ శాట్కు కల్పనా చావ్లా పేరు పెట్టారు. నేడు కల్పనా చావ్లా జయంతి సందర్భంగా ఆమెను స్ఫూర్తిగా తీసుకొని భారతీయ మహిళలు శాస్త్ర సాంకేతిక రంగంలో మరింత ముందంజలో ఉంటారని ఆశిద్దాం.

# నిరుద్యోగ యువతకు ఉపాధి కోసం ఒక్కొక్కరికి మూడు లక్షల ఆర్థిక సహాయం

### ఐదు లక్షల మందికి అందించనున్న ప్రభుత్వం... మంత్రి సీతక్క



కూకట్ పల్లి మార్చి 17 నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల మంది నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కోసం ఒక్కొక్కరికి మూడు లక్షలు అందించనున్నదని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి సీతక్క తెలిపారు. మార్చి 2025 నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి ఒక మైలురాయి చర్యలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం 2025 ఆవిష్కరించింది. దీని ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలకు చెందిన ఐదు లక్షల మంది నిరుద్యోగ యువతకు మూడు లక్షల ఆర్థిక సాయం అందిస్తుంది అని ఆమె అన్నారు. స్వయం ఉపాధి అవకాశాలు మరియు ఆర్థిక సాధికారత లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి తెలిపారు. ఈ పథకం తెలంగాణ సమ్మిళిత అభివృద్ధి నిబద్ధతను ప్రతిబింబిస్తుందని వ్యాపారాలు ప్రారంభించడానికి యువతకు వనరులను సమకూర్చడం ద్వారా రాష్ట్రం వీటిని లక్ష్యంగా పెట్టుకుందన్నారు.

స్థానిక వ్యవస్థాపకతను ప్రోత్సహించండి. అని సామాజిక ఆర్థిక స్థిరత్వాన్ని బలోపేతం చేయండి అని ఆమె పిలుపునిచ్చారు. ఈ చొరవ ఆశలు పునరుద్ధరించండం ద్వారా అణగారిన వర్గాలను ఉద్ధరించడానికి ఆచరణాత్మక పరిష్కారాలు అందించడం ఒక మార్గమని ఆమె అన్నారు. ములుగు జిల్లాలోని యువతి యువకులందరూ దరఖాస్తులు చేసుకోవాలని దీనికి స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తమ తమ గ్రామాల్లో ఉన్న యువతి యువకులకు తెలియజేయాలని మంత్రి రాష్ట్ర ప్రజలకు సూచించారు.

# మనం మనబడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తల్లిదండ్రుల పాదపూజ





దేవరకొండ నీలగిరి వార్త

కని పెంచి పెద్ద చేసిన తల్లిదండ్రుల రుణం ఎన్ని జన్మలైనా తీర్చుకోలేమని జన్మజన్మలకు తీరని రుణబంధాన్ని ఎన్ని పాద పూజలు చేసిన ఆ రుణం తీరదని పడమటిపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిన్యా నాయక్ మనం మనబడి ఫౌండేషన్ అధ్యక్షులు చైర్మన్ సూర్య పల్లి వెంకట్ అన్నారు. మనం మనబడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పడమటిపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో చదువు సంస్కారం తల్లిదండ్రుల పాత్ర తల్లిదండ్రుల పాద పూజ కార్యక్రమంతో పాటు 2025 సంవత్సరంలో వివిధ అంశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమాన్ని పాఠశాలలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు పాఠశాల తల్లిదండ్రులకు పాద పూజ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్కారం బడి నుండే మొదలు కావాలని సంస్కారం లేని విద్య వృధా అవుతుందని పదవ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని తల్లిదండ్రులు సైతం పాదపూజ చేసిన తమ పిల్లలను అక్షింతలు పువ్వులతో తమ చిన్నారులను ఆశీర్వదించారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న మనం మనబడి ఫౌండేషన్ భవిష్యత్తులో సైతం మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా 2025 వ సంవత్సరంలో వివిధ అంశాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జ్ఞాపికలను అందించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ ఆర్. మదనాచారి నీ శాలువతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిన్యా నాయక్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఆర్ వి మనోహర్ కుమార్, కర్నాటి వాసుదేవ్, ముడి అంజయ్య, ఆర్. లచ్చిరాం ,డి. పద్మారెడ్డి ఎం. ప్రతాపరెడ్డి, కే .సర్దార్ సింగ్, పి శైలు, కే. రఘువీర్, బి.మహేశ్వరి, డి. కరుణ ,టి. సరిత, బి. శివ, ఎం. నారాయణ సింగ్, పి .విజయలక్ష్మి , కే. వెంకటేశ్వర్లు, దేవేందర్ నాయక్ ,పీ .దేవేందర్ రెడ్డి, ఎం శివ, డాక్టర్ ఆర్ మదనా చారి, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 60ఫీట్ల రహదారికి శివనాగేంద్ర నగర్గా నామకరణ

### ఏకగ్రీవంగా తీర్మానించిన తాత్కాలిక కమిటి.

### ముఖ్య అతిథిగా కాంగ్రెస్ నాయకులు ముష్కమళ్ళ సుధాకర్



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ అండర్ రైల్వే గేట్ ప్రాంతంలోని 33వ డివిజన్ లో నూతనంగా నిర్మించిన 60ఫీట్ల రహదారికి తాత్కాలిక కమిటి ఆధ్వర్యంలో శివనాగేంద్ర నగర్గా ఏకగ్రీవంగా తీర్మానించారు. ఆకుతోట ల్యాండ్ సర్వే కన్సల్టెన్సీ అధినేత ఆకుతోట రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానిక 33వ డివిజన్ కార్పొరేటర్ భర్త కాంగ్రెస్ నాయకులు ముష్క మళ్ళ సుధాకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు కమిటీ సభ్యులు స్థానిక సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం వారు మాట్లాడుతూ నూతన కమిటీ సభ్యులకు కాలనీ వాసులకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఫిబ్రవరి 9న మొదటి మీటింగ్ నిర్వహించి వెంటనే కాలనీ ఏర్పాటు చేయడం అభినంద నీయమని నాగమయ్య టెంపుల్ దగ్గర స్పీడ్ బ్రేకర్స్, సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం మంత్రి శ్రీమతి కొండా సురేఖ మురలీధర్ రావుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తానని అన్నారు. కాళీ స్థలాల్లో రాత్రుళ్ళు మద్యం, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చర్యలు, ఇసుక లారీల నిండి ఉసిక రోడ్డు మీద వదిలేయకుండ సంబంధిత అధికారులతో మాట్లాడుతానని తెలిపారు. కాళీ స్థలాలు క్లీన్ చేసేలా చర్యలు ఇతర రాష్ట్రాల నుండి వచ్చి కిరాయికి ఉండేవాళ్ళకు స్వంత ఇంటివాళ్ళు అడ్రస్ ప్రూఫ్ తీసుకునేలా రాత్రివేలల్లో పెట్రోలింగ్ జరిగేలా చూస్తానని అన్నారు. రోడ్డు చివర లక్ష్మి నగర్ లే అవుట్ లో ఉన్న పార్క్ స్థలంలో అభివృద్ధిలోకి తీసుకురావడానికి కమిటీ తీసుకున్న నిర్ణయాలను అమలు అయ్యేలా ప్రయత్నిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమాలు కమిటీ సభ్యులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు: కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



శేరిలింగంపల్లి. నీలగిరి వార్త

పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల ఇందిరానగర్ లోని "మస్జీద్-ఈ- హజా దిలవర్ షా బేగం" మస్జీద్ వద్ద ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిధులుగా శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పాల్గొన్నారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...ఇఫ్తార్ విందులో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రహీం భాయ్, షఫి భాయ్, అజ్జు భాయ్, సయ్యద్ నయీమ్, ఆఫ్జల్, ఖాసీం, మహమూద్, సత్తార్, సలీం, ఇక్బాల్, ఫరీద్, యూసుఫ్, నదీమ్, అహ్మద్, ఖలీల్, ముస్లిం సోదరుల తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- ఫోన్ కాల్స్ బెదిరింపులు వస్తే 1930కు ఫిర్యాదు చేయాలి**

**- వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి**





తాండూరు/ నీలగిరివార్త ప్రతినిధి :

సైబర్ నేరాల పట్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి అన్నారు. దోపిడిలు, దొంగతనాల కన్నా సైబర్ నేరాలే అంత్యంత ప్రమాదకరమని అన్నారు. సోమవారం తాండూరు పట్టణంలోని వినాయక కన్వెన్షన్ హాల్ లో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి పోస్టర్ విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా సైబర్ నేరగాళ్లు మోసాలకు తెగబడుతున్నారని చెప్పారు. ఇటీవల కాలంలో సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని గుర్తు చేశారు. ప్రజల అమయాకత్వం, భయం, నిర్లక్ష్యం తదితర అంశాలను అసరాగా చేసుకుని సైబర్ మోసాలు చేస్తారని అన్నారు. సైబర్ నేరాల పట్లా ప్రతి ఒక్కరు అవగాహ న పెంచుకుంటేనే ఉక్కుపాదం మోపవచ్చన్నారు. సైబర్ మోసగాళ్లు అని అనుమానం వస్తే వెంటనే 1930కి కాల్ చేసి పిర్యాదు చేయవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో తాండూరు డీస్పీ బాలకృష్ణా రెడ్డి, పట్టణ సంతోష్ కుమార్, రూరల్ సీఐ నగేష్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డా. జయప్రసాద్, పోలీసు శాఖ సిబ్బంది, పాల్గొన్నారు.

## రాష్ట్ర సదస్సులో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు ,బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీస్ జె ఏసి చైర్మన్ బేరి రామచంద్ర యాదవ్

శేరిలింగంపల్లి. నీలగిరివార్త

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావటానికి అనేక వాగ్దానాలు చేసింది . అందులో ముఖ్యంగా విద్యా వ్యవస్థకు బడ్జెట్లో 15% కేటాయిస్తామని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ఆరు గ్యారంటీలు బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ ఫలాలు అందిస్తామని వాగ్దానాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధంగా రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రాథమిక హక్కుల ప్రకారం విద్యా హక్కుల చట్టం ప్రకారం 14 సంవత్సరాలు వయసు వరకు బాలబాలికలకు అందరికీ నాణ్యమైన ఉచిత విద్య బోధించే బాధ్యత ప్రభుత్వానిదే. ఎందుకో మరి కాలానుగుణంగా 2001 నుండి పాఠశాల విద్యా వ్యవస్థ నిర్వీర్యం కావడం సోచనియం. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో సరియైన వ్యవస్థ పాఠశాలలు క్రీడా ప్రాంగణాలు బోధించే ఉపాధ్యాయులు లేక నాణ్యత విద్య లేక గ్రామీణ ప్రాంత ప్రజలు కూడా తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలో చేర్పించడం జరిగుతుంది. పేదరికంలో ఉన్న ఈ సమాజంలో అట్టడుగున ఉన్నా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీస్ ప్రజలు చాలావరకు విద్యకు దూరం కావడం జరుగుతుంది ముఖ్యంగా బాలికలు సరియైన వసతులు లేక బాలికలకు మూత్రశాలలు బాత్రూం లాంటివి లేక ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారు గత టిఆర్ఎస్ ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కి విద్యా విషయంలో మెమొరండం కూడా సమర్పించడం జరిగింది. బడ్జెట్లో కేటాయించడం కొంత జరిగిన ఆ బడ్జెట్ను పూర్తిస్థాయిలో అమలు పరచకుండా ఖర్చు చేయకుండా ఇతర శాఖలకు బదిలీ చేయడం జరుగుతుంది. పోలీసు వ్యవస్థ తర్వాత విద్యా వ్యవస్థను ఉపాధ్యాయ ఆధ్యాత్మిక వర్గం ఇతర ఉద్యోగ వర్గం ఎన్నికల నుండి అన్ని పనులకు ప్రభుత్వం వాడుకుంటుంది. విద్యా వ్యవస్థ కుంటు పడటానికి మరొక కారణం ఇబ్బందిగా పాఠశాలలను స్థాపించుకోమని లైసెన్స్ ప్రైవేటు వ్యాపారులకు కేటాయిస్తూ పేదలకు చదువుకు దూరం చేయడం జరుగుతుంది. హైదరాబాద్ వరంగల్ నిజాంబాద్ ముఖ్యంగా పట్టణాల్లో అరవై ఐదు శాతం విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలోనే చదువుకోవడం జరుగుతుంది ప్రభుత్వం రోజురోజుకూడా ఈ విద్యా వ్యవస్థను ప్రైవేట్ పరం చేస్తున్నటే కనబడుతుంది పౌర సమాజం కు రాజ్యాంగం ప్రకారం ప్రాథమిక విద్య ఉన్నత విద్య విడదీసి పేదలకు ముఖ్యంగా బడుగు బలహీన వర్గాలకు విద్య అందించే బాధ్యత ప్రభుత్వానిదే బాధ్యత. సుమారుగా 22 వేల పాఠశాల లు తెలంగాణ రాష్ట్రంలో అంచెలంచెలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా ఇప్పటివరకు వరకు మూతపడిన పాఠశాలలు మూత పడుతూనే ఉన్నాయి. రాష్ట్రం అభివృద్ధి చెందిందని ఎంత డెవలప్మెంట్ జరిగినా విద్యావ్యవస్థ నిర్వీర్యమైందని చెప్పక తప్పదు. విద్య పట్టణాల్లోనే జరుగుతుంది పల్లెలు సున్న. పల్లెల్లో ఒక్క విద్యా ఏ కాకుండా వైద్యం ఉపాధి ఉద్యోగం బ్రతుకుతెరువు కోసం కూలీలందరూ పేదలందరూ పట్టణాల బాట పడుతున్నారు పట్టణాలు క్రిక్కిరిసి మురికివాడలో కూడ సౌకర్యాలు లేక ప్రాథమిక పాఠశాలలు లేక పేదలు హైదరాబాద్ పట్టణంలో కూడా నిరాక్షర రాశులుగా మిగులుతున్నారు లెక్కలు మాత్రం గ్రామీణ ప్రాంతం నుండి



హైదరాబాద్ వరకు 60 శాతం అక్షర రాశత అని ఏదో తప్పుడు లెక్కలు చూపిం చేసి అందరికీ విద్య అని నినాదాలు ఇస్తుంటారు. ఆర్ కృష్ణయా ద్వారా ఎన్నో పోరాటాలు చేయడం అందరికి తెలుసు ప్రాథమిక విద్య నిర్వీర్యం అవుతుందని గ్రామీణ ప్రాంతం నుండి పట్టణం వరకు విద్యకు 15% బడ్జెట్ నిధులు కేటాయించాలని కూడా సమర్పించడం జరిగింది అనేక సంఘాలు పేదల కోసం సిఆర్పిఎఫ్ డిబిఎఫ్ ఎంబీఎఫ్ ప్రొటెక్షన్ ఫర్ చైల్డ్ఎడుకేషన్ అనేక సంఘాలు కమ్యూనిస్టు పార్టీలు ఎంత మొత్తుకున్నా హాస్టల్ ఏర్పాటుచేసి సౌకర్యాలు కల్పించి పేదలకు విద్య వసతులు కల్పించి విద్య ప్రమాణాలు పెంచాలని ఎన్నోసార్లు కోరాం.ప్రభుత్వం చేవికి ఎక్కడం లేదు. పాఠశాల ముఖ్యంగా ప్రాథమిక విద్య కుంటుపడి వేరు గా ప్రైవేటు పాఠశాలలు ఎక్కువవుతుంటే ఉన్నత విద్య కూడా పేదవారికి అందని ద్రాక్ష పండులా మారింది. ఉన్నత విద్యలో కూడా స్కాలర్షిప్లు సమయానికి ఇవ్వక సరైన సదుపాయాలు కల్పించక బడ్జెట్లో నిధులు కేటాయించక విద్యావ్యవస్థ అభాసిపాలవుతుంది. విద్యారంగంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు మరియు ఆఫీస్ ఉద్యోగులు కూడా ఇతర పనులకు ప్రభుత్వం వినియోగించడం గమనారహం. విద్య ప్రాథమిక హక్కు కాబట్టి 15% నిధులు కేటాయించాలి కేటాయిం చడమే కాకుండా పూర్తిగా ఖర్చు చేసి నిర్వీర్యమైన ఈ విద్యా వ్యవస్థను పునరుజీవం చేయాలని జె. ఎ. సి.తరపున ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనేకమంది పెద్దలు తమ తమ ప్రసంగంలో విద్య గురించి మాట్లాడారు మరియు ప్రభుత్వానికి మెమొరండం కూడా సమర్పించడం జరిగింది. 2025 2026 బడ్జెట్లో 15% బడ్జెట్ కేటాయించి పూర్తి స్థాయిలో ఖర్చు చేయాలని గత సంవత్సరం 50% కూడా విద్యకు ఖర్చు చేయలేదని కేటాయింపు బడ్జెట్ ఏమీ లాభం అని పేదలు వాపోతున్నారు. తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో చదివించడానికి బాధపడుతున్నారు వారి ఆత్మ విశ్వాసం సన్నగిల్లింది. ప్రైవేటు పాఠశాలలు ఫుల్లుగా ఉంటే ప్రభుత్వ పాఠశాలలో నిలు గా ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలలో బోధన గురించి మాట్లాడితే ప్రైవేట్ పాఠశాలలే నయం అనిపిస్తుంది కానీ పేదలు ఫీజు కట్టలేక అప్పుల పాలవుతున్నారు ఇప్పుడు కొత్త నినాదం వచ్చింది అప్పుల పాలయింది కాబట్టి జీతాలు కూడా టైం పీయలేకపోతున్నాను అంటే ప్రభుత్వ ఉద్యోగస్తులు కూడా తిరుగుబాటుకు రెడీ అవుతున్నారు ఎమ్మెల్యేలకు ఎంపీలకు లక్షల కొద్ది జీతాలు అందరికీ కోట్ల.... ఖర్చులు విద్యావ్యవస్థకు డబ్బులు లేవా... లక్షల జీతాలు ఉంటే మీరిచ్చే బోటాబోటి బడ్జెట్ కేటాయింపు ఖర్చు జీతాలకే సరిపోతున్నది. తప్పకుండా 15% విద్యా వ్యవస్థకు నిధులు కేటాయించి పూర్తిస్థాయిలో ఖర్చు చేయాలని జె ఎ.సీ. తరపున అందరు కోరడం జరిగింది పట్టణాల్లో 65 శాతం పల్లెల్లో 55% విద్యార్థులు ప్రైవేటు పాఠశాలలో చదువుతున్నారు ప్రాథమిక పాఠశాలల్లో కేవలం 35 నుండి 45 శాతం బాలబాలికలు ప్రభుత్వపాఠశాలలో చదువుతున్నారు.ప్రభుత్వం శ్రద్ధ తీసుకొని తెలంగాణ రాష్ట్రంలో ప్రాథమిక ఉన్నత విద్య పేదలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని 15% బడ్జెట్లో విద్యకు కేటాయింపులు జరిగి చేయాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ యూత్ అధ్యక్షులు కుమార్ యాదవ్ నిధులు మరియు అభిమానులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

.ధనసిరి ప్రకాశ్ కార్యదర్శి బాలల హక్కుల పరిరక్షణ వేదిక
దళిత బహుజన ఫ్రంట్ ఎం. వి. ఫౌండేషన్
తల్లుల సంఘం , నెట్వర్క్ ఫర్ ప్రొటెక్షన్ అఫ్ చైల్డ్ రైట్స్
ప్రజా ఉద్యమాల జాతీయ వేదిక , సోషల్ డెమోక్రటిక్ ఫోరం
తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ : ఆర్ వెంకట్ రెడ్డి ఎం.వి ఫౌండేషన్ జాతీయ కన్వీనర్
డాక్టర్ ప్రసన్న హరికృష్ణ ఎమ్మెల్సీ కంటెసిటంగ్ పర్సన్
శంకర్, దళిత బహుజన్ ఫ్రంట్
కన్నెగంటి రవి, రైతు స్వరాజ్య వేదిక

## శ్రీశ్రీశ్రీ ఉమామహేశ్వర స్వాముల వారి దేవాలయం (మఠం బండ) వడి బియ్యం ప్రసాదం వితరణ



### శివపార్వతుల కళ్యాణంలో పోసిన వడి బియ్యం వండి ప్రసాదం అందజేత

దేవరకొండ నీలగిరి వార్త

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవరకొండ శివారులోని ఘాజీ నగర్ రహదారిలో గల శ్రీ శ్రీ శ్రీ ఉమామహేశ్వర స్వాముల వారి దేవాలయంలో (మఠం బండ) మహాశివరాత్రి రోజున జరిగిన కళ్యాణంలో శివపార్వతులకు పోసిన వడి బియ్యాన్ని సోమవారం దేవాలయంలో వండి భక్తులకు తీర్థ ప్రసాదం అందించారు .ఈ సందర్భంగా అధ్యక్షులు సమడం జయరాములు ,కోశాధికారి ముసిని వేణు ,ఉపాధ్యక్షులు కొమ్మినేని విజయ్ కుమార్ పందిరి వెంకన్న నీలా సంజీవ్ కుమార్ దేవాలయానికి విచ్చేసినటువంటి భక్తులు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధిలో భక్తులు భాగస్వామ్యం అవుతున్నారని దేవాలయం పునర్నిర్మాణం జరగడంతో పాటు అనతి కాలంలోనే వైభవోపేతంగా దాతల సహకారంతో నిర్మించబోతున్నట్లు ఆయన తెలిపారు. దేవాలయాన్ని దర్శించి పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆయన తెలిపారు. మఠం బండపై



నిర్మితమవుతున్న దేవాలయం కోనేరులు తోపాటు ఆహ్లాద భరితమైనటువంటి పచ్చని పంట పొలాల మధ్యలో బండపై వెలసినటువంటి అత్యంత ప్రాచీన చరిత్ర కలిగిన పురాతన కాలమైనటువంటి శివలింగాల ఆలయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సమడం జయరాములు, కోశాధికారి ముసిని వేణు, ఉపాధ్యక్షులు కొమ్మినేని విజయ కుమార్, పందిరి వెంకన్న, నీల సంజీవ్ కుమార్, గోపర్ల శ్రీను, అనబోలు శ్రీనివాస్ రెడ్డి, ముషిని అంజన్, పాండవయ్య ,వాస వెంకటేశ్వర్లు సముద్రాల వెంకన్న,వనం శివ, కజ్జ శ్రీను , ఏలే వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ ఉమామహేశ్వర స్వామి వారి దేవాలయానికి విరాళాన్ని అందజేసిన సముద్రాల ఆనంద్ దివ్య దంపతులు

దేవరకొండ నీలగిరి వార్త

ఘాజీ నగర్ దారిలో గల మఠం బండ పై ఉన్నటువంటి శ్రీ శ్రీ శ్రీ ఉమామహేశ్వర స్వాముల వారి దేవాలయానికి పట్టణానికి చెందిన వాసవి కళ్యాణ మండపం కోశాధికారి సముద్రాల ఆనంద్ దివ్య దంపతులు 20వేల 116 రూపాయలకు గాను ఐదువేల రూపాయలను సోమవారం ఆలయ అధ్యక్షులు కోశాధికారి కి అందించారు. ఈ సందర్భంగా దంపతులను ఆలయ అధ్యక్షులు కోశాధికారి ఉపాధ్యక్షులు కమిటీ భక్తులు సాదరంగా ఆహ్వానించి స్వామివారి కృపా కటాక్షాలు నిండుగా ఉండాలని వారు తెలిపారు. ఈ సందర్భంగా సముద్రాల ఆనంద్ దివ్య దంపతులు మాట్లాడుతూ దేవాలయం పునర్నిర్మాణానికి తమ వంతుగా విరాళాలను అందించామని తెలిపారు.

## వేలం పాట కైవసం చేసుకున్న గోపాలపురం వాసి

నీలగిరి వార్త హుజూర్ నగర్ రూరల్..

మండల పరిధిలోని గోపాలపురం శ్రి ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో ఈరోజు దేవాలయం వద్ద కొబ్బరికాయలు,వాహన పూజ సామాగ్రి పూలు మరియు బొమ్మలు అమ్ముకొనుటకు వేలంపాట కార్యక్రమం జరిగినది ఇట్టి కార్యక్రమంలో రెండు సంవత్సరాలకు గాను అనగా 01-04- 2025 నుండి 31-03- 2027 వరకు 1, 32,000 ఒక సం వత్సరానికి గాను శ్రీ మద్రికంటి నాగేశ్వ రావు గోపాలపురం వాస్తవ్యులు పాటను కైవసం చేసుకున్నారు అదేవిధంగా ఈరోజు హుండీ లెక్కింపు కార్యక్రమం జరిగినది 4 నెలలకి గాను %=రూ%. 1,03,361 దేవాలయ ఆదాయం హుండీ ద్వారా వచ్చినది ఇట్టి కార్యక్రమంలో పరిశీలకులు పి ఏడుకొండలు గారు ఆలయ కార్య నిర్వహణ అధికారి టీవీ చలపతి గారు మరియు గ్రామ ప్రజలు అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.



## శ్రీశ్రీశ్రీ ఉమామహేశ్వర స్వాముల వారి దేవాలయానికి విరాళం అందజేత

**విజయ లక్ష్మి ట్రేడర్స్ అధినేత అనుబోలు శ్రీనివాస్ రెడ్డి స్వప్న దంపతులు 20వేల 116లో అందజేత**



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణానికి చెందిన విజయ లక్ష్మి ట్రేడర్స్ అధినేత అనుబోలు శ్రీనివాస్ రెడ్డి స్వప్న దంపతులు సోమవారం శ్రీశ్రీశ్రీ ఉమామహేశ్వర స్వాముల వారి దేవాలయం మఠం బండ ను సందర్శించి దేవాలయ అభివృద్ధిలో భాగంగా ₹10,016 మొదటి విడతగా అందివ్వగా రెండో విడత లో మరొక 10,016 రూపాయలను అందించగా మొత్తం 20 వేల 116 రూపాయలు రూపాయలను ఆలయ అధ్యక్షులు సమడం జయరాములు, కోశాధికారి ముసిని వేణు లకు అందించారు. ఈ సందర్భంగా ఆయనను దేవాలయ పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తూ స్వామి వారి కటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

## మాజీ సిఎంను కలిసిన పూదరి సైదులు



నాంపల్లి నీలగిరి వార్త మార్చి 17:

బిఆర్ఎస్ జిల్లానాయకులు పూదరి సైదులు తన పుట్టిన రోజు సందర్భంగాఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో మాజీ సిఎం కేసీఆర్ ఆశీస్సులు తీసుకోవడం జరిగింది.

## పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాయం పేరును ప్రభుత్వం యధావిధిగా కొనసాగించాలి

**ఆర్యవైశ్య యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బొమ్మిడి అశోక్**

నీలగిరి వార్త, సూర్యాపేట:-

తెలంగాణ ప్రభుత్వం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాన్ని సురవరం ప్రతాపరెడ్డి విశ్వవిద్యాలయంగా పేరు మార్చడాన్ని ఆర్యవైశ్య యువజన సంఘం తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని తక్షణమే ప్రభుత్వం ఉత్తర్వులు రద్దుచేసి పొట్టి శ్రీరాములు పేరును యధావిధిగా కొనసాగించాలని సూర్యాపేట ఆర్యవైశ్య యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బొమ్మిడి అశోక్ కోరారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 1987 సంవత్సరంలో భావితరాలకు ఆయన విశిష్టతను తెలియజేసే విధంగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంగా ఆనాటి ఎన్టీఆర్ ప్రభుత్వం నామకరణం చేసిందని గుర్తు చేశారు. అమరజీవి పొట్టి శ్రీరాములు ఒక ప్రాంతానికి ఒక రాష్ట్రానికి చెందిన వ్యక్తి కాదని భారత దేశ స్వాతంత్ర పోరాటంలో మహాత్మా గాంధీతో కలిసి దేశ స్వాతంత్ర్యం ఉద్యమంలో ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని మూడు పర్యాయాలు జైలు జీవితం గడిపి



క్రియా కీలక పాత్ర పోషించాడని తెలిపారు. పొట్టి శ్రీరాములు గొప్ప మహనీయులని ఒక రాష్ట్రానికి ఒక ప్రాంతానికే పరిమితం చేయవద్దని ఆర్యవైశ్యుల కుటుంబానికి చెందిన వ్యక్తిగా చూడవద్దని హరిజన ఉద్యమంలో కూడా పాల్గొన్నాడని చెప్పారు. ప్రభుత్వం వెంటనే పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్చడాన్ని ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు నరేంద్రుని విద్యాసాగర్ రావు, ఆర్యవైశ్య నాయకులు బజ్జూరి శ్రీనివాస్, శీలా శంకర్, ఓరుగంటి సంతోష్, బిక్కుమల్ల సంతోష్, యామా సంతోష్, పాలవరపు నరసింహారావు, బెలిదే నాగేందర్, ఇమ్మడి సందీప్, బొమ్మిడి సంతోష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి అర్జీలను అధికారులు త్వరగా పరిష్కరించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య.



హనుమకొండ నీలగిరి వార్త.

హనుమకొండ వివిధ సమస్యలపై ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు స్వీకరించారు. జిల్లాలోని పలు మండలాలకు చెందిన ప్రజలు వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజావాణి కార్యక్రమంలో 76 అర్జీలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన వివిధ సమస్యలను పెండింగ్ లో లేకుండా త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, ఇతర జిల్లా అధికారులతో పాటు పలువురు తహసిల్దార్లు పాల్గొన్నారు.

# ఉపరాష్ట్రపతి ధన్ ఖడ్‌ని పరామర్శించిన :ఎంపీ రవిచంద్ర




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఇటీవలే అనారోగ్యానికి గురై విశ్రాంతి తర్వాత కోలుకుని పార్లమెంట్ కు హాజరైన ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్ ఖడ్ ను బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ ఉప నేత, రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సహచర ఎంపీలతో కలిసి సోమవారం పరామర్శించారు. పార్లమెంట్ ఆవరణలోని రాజ్యసభ చైర్మన్ ఛాంబర్లో ఈ మేరకు ఆయనను కలిసి ఆరోగ్య పరిస్థితిని వాకబు చేశారు. ప్రజలు, దేవుని ఆశీస్సులతో సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవడం పట్ల ఎంపీ రవిచంద్ర ఆనందం వ్యక్తం చేశారు. మరింత కాలం ప్రజా సేవకు అంకితం కావాలని ఆయన ఆకాంక్షించారు. ఉపరాష్ట్రపతిని కలిసి పరామర్శించిన వారిలో తెలంగాణకు చెందిన భాజపా ఎంపీ డాక్టర్ కె. లక్ష్మణ్ కూడా ఉన్నారు.

# దళితుల అభివృద్ధికి తక్షణ చర్యలు తీసుకోవాలి : బిఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బంకా మల్లయ్య

ముదిగొండ నీలగిరి వార్త మార్చి 18.



ముదిగొండ: ప్రభుత్వం దళితుల అభివృద్ధికి కేటాయించిన నిధులను పూర్తి స్థాయిలో వినియోగించి, వారి హక్కులను పరిరక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ ఎస్సీ సెల్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు బంకా మల్లయ్య డిమాండ్ చేశారు. ముదిగొండలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత బడ్జెట్‌లో దళితుల సంక్షేమానికి తగిన నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం ముందుంచాల్సిన కొన్ని కీలక డిమాండ్లను వివరించారు:అంబేద్కర్ అభయాహస్తం పథకం కింద ఒక్కో దళిత కుటుంబానికి రూ. 12 లక్షల నిధులు కేటాయించాలని తక్షణ చర్యలు చేపట్టాలి.గత బడ్జెట్‌లో ప్రభుత్వం ఖర్చు చేసిన ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులపై శ్వేతపత్రం విడుదల చేయాలి.ప్రస్తుత బడ్జెట్‌లో సబ్ ప్లాన్ నిధులను కేటాయించి దళిత గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును వెంటనే అమలు చేయాలి.ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించి తక్షణమే జీవో అమలు చేయాలి.ఈ డిమాండ్లపై ఉభయ సభల్లో చర్చ జరిపి, ఆమోదం కోసం కృషి చేయాలి. ఈ డిమాండ్లు నెరవేరే వరకు నిరంతరం పోరాటం కొనసాగిస్తామని బంకా మల్లయ్య స్పష్టం చేశారు. ప్రభుత్వ అనుసరిస్తున్న విధానాల వల్ల దళితులు, బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. బిఆర్ఎస్ నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# 64 గ్రాముల బంగారు ఆభరణాలను రికవరీ చేసిన భద్రాచలం పోలీసులు



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

ఈనెల 9న భద్రాచలం లోని ఇందిరా మార్కెట్ లో ఒక మహిళా మెడలోంచి 64 గ్రాముల బంగారు గొలుసులు ఎత్తుకెళ్లిన దొంగలను పట్టుకున్న భద్రాచలం పోలీసులు.

వారి వద్ద నుంచి 64 గ్రాముల బంగారు గొలుసులను రికవరీ చేసిన పోలీసులు.

దొంగతనానికి పాల్పడిన ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన పోలీసులు.

చాకచక్యంగా వ్యవహరించి తొందరగా దొంగలను పట్టుకున్న భద్రాచలం సీఐ బి రమేష్, ఎస్సై బి రామకృష్ణ, కానిస్టేబుల్స్ సిహెచ్ రామారావు, డి లక్ష్మ ణ్, బి సతీష్, హెూంగార్డ్ పి తిరుపతి లను అభినందించిన భద్రాచలం ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్.

# నీటి సరఫరాలో అవాంతరాలు లేకుండా చూడండి

### నగర మేయర్ గుండు సుధారాణి.

### కమిషనర్‌తో కలిసి ఫిల్టర్ బెడ్ ఈ ఎస్ ఎల్ ఆర్ లపరిశీలన

### నీటి సరఫరా తీరును అడుగుతెలుసుకున్న మేయర్ కమిషనర్



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వేసవి కాలం దృష్ట్యా ప్రజలకు నీటి సరఫరా లో అవాంతరాలు లేకుండా చూడాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు.సోమవారం బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే తో కలిసి మేయర్ నగర పరిధి లోని వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ బాలాజీ నగర్ ఖాజీపేట విష్ణుపురి సోమిడి లో గల ఈ ఎస్ ఎల్ ఆర్ ల ను క్షేత్ర స్థాయి లో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మేయర్ కమిషనర్ లు వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ ను సందర్శించి నీటి సరఫరా తీరు శుద్దీకరణ విధానం ను అడిగి తెలుసుకొని ఫిల్టర్ బెడ్ నుండి ఎన్ని ప్రాంతాలకు నీరు సరఫరా జరుగుతుంది అని అడిగి తెలుసుకున్నారు.వడ్డేపల్లి జంక్షన్ కు చేరుకొని జంక్షన్ విస్తరణకు తీసుకోవాల్సిన చర్యలు గురించి టౌన్ ప్లానింగ్ అధికారులతో చర్చించి ఎన్ జీ ఓస్ కాలనీ వైపు ప్రజల సౌకర్యార్థం రోడ్ కు అడ్డం గా ఉన్న ఎలక్ట్రికల్ పోల్ ను తొలగించాలని అధికారులను ఆదేశించారు. బాలాజీ నగర్ ఖాజీపేట విష్ణుపూరి లోని ఈ ఎస్ ఎల్ ఆర్ లను సందర్శించి స్థానిక కార్పొరేటర్ ను నీటి సరఫరా తీరు గురించి అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. బల్దియా కాకుండా ఇతర డిపార్ట్మెంట్ వారు అభివృద్ధి పనులు చేపట్టే క్రమం లో బల్దియా నుండి ఎన్ ఓ సి పొందిన తర్వాతే పనులు చేపట్టేలా చూడాలని అధికారులకు సూచించారు.అనంతరం సోమిడి రోడ్డులో వాటర్ సప్లై సరఫరా తీరును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సిరంగి సునీల్ విజయ శ్రీ రజాలే ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి హెచ్ ఓ రమేష్ ఈ ఈ లు మహిందర్ మాధవి లత డి ఈ లు సారంగం కార్తీక్ రెడ్డి ఏ ఈ సరిత తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా పై అభ్యంతరాల స్వీకరణ

హనుమకొండ నీలగిరి వార్త.



హనుమకొండ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఓటర్ల జాబితా ఫారం 6, 7, 8ల సవరణ పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్ నిర్వహించారు.సోమవారం హనుమకొండ లోని ఆర్డీవో కార్యాలయంలో ఓటర్ల జాబితా సవరణపై గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఈ సమావేశాన్ని నిర్వహించారు. ఓటర్ల జాబితాలో నూతన, ఓటర్ల మార్పుచేర్పులు, ఒక నియోజకవర్గంలో నుంచి మరొక నియోజకవర్గ మార్పులు చేర్పులు, చిరునామా మార్పిడి దరఖాస్తు చేసుకునే విధంగా బిఎల్వోల వద్ద నమోదు చేసుకునేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని ఆర్డీవో కోరారు. బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాను ఇవ్వాలని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధులు అభ్యంతరాలు తెలియజేయడంతో పాటు సూచనలు చేశారు.ఈ సమావేశంలో ఎన్నికల విభాగం నాయబ్ తహసిల్దార్ సిరంగి విఠలేశ్వర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎండి నేహాల్, రావు అమరేందర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, శ్యామ్ సుందర్ , సయ్యద్ ఫైజుల్లా, తదితరులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యంగా సర్జరీ చేసిన వైద్యులను సస్పెండ్ చేయాలి

### వెన్నెల కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలి.

### ఐద్వా జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల.




వరంగల్ సిటీ నీలగిరి వార్త.

వరంగల్ సీకేఎం ఆసుపత్రికి కాన్పు కోసం వచ్చిన ఈర్ల వెన్నెలకు నిర్లక్ష్యంగా సర్జరీ చేసిన వైద్యులను వెంటనే సస్పెండ్ చేయాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) వరంగల్ జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల డిమాండ్ చేశారు. సోమవారం ఐద్వా ఆధ్వర్యంలో సికెఎం ఆసుపత్రి ఎదుట భారీ ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా రత్నమాల మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ కు చెందిన ఈర్ల వెన్నెల అనే యువతీ ఈనెల 11న సీకేఎంలో మగ బిడ్డకు జన్మనిచ్చిందని అన్నారు. ఆసుపత్రిలో సర్జరీ చేసే క్రమంలో అక్కడి వైద్యులు ఆమె పొట్టలో ప్యాడ్ (దూది) ఉంచి అలాగే కుట్లు వేసి ఇంటికి పంపించారని అన్నారు. ఈ క్రమంలో ఇంటికి వెళ్లిన వెన్నెల మలమూత్రాలు వెళ్లలేక సుమారు మూడు రోజులపాటు తీవ్ర ఇబ్బందులు పడి ప్రాణాపాయస్థితికి వెళ్లిందన్నారు. దీంతో భయాందోళనకు గురైన కుటుంబ సభ్యులు ఆమెను హన్మకొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించగా అక్కడి వైద్యులు ఆమెను పరీక్షించి ఆరు శాతం ఉండవలసిన ఇన్ఫెక్షన్ 66 శాతానికి పెరిగిందని చెప్పినట్లు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన వెన్నెలకు నిర్లక్ష్యంగా వైద్యం చేసిన సంబంధిత వైద్యులను వెంటనే సస్పెండ్ చేసి బాధిత కుటుంబానికి రూ. 5లక్షల పరిహారం ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. వెన్నెలకు అయ్యే వైద్య ఖర్చులన్నీ ప్రభుత్వమే భరించాలన్నారు. ఈ ఘటనపై జిల్లా కలెక్టర్ స్పందించి వెన్నెలకు నిర్లక్ష్యంగా సర్జరీ చేసిన వైద్యులను సస్పెండ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేనియెడల ఐద్వా ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సీకేఎం ఆస్పత్రిపై మంత్రి కొండా సురేఖ దృష్టి సారించి సంబంధిత వైద్యులపై చర్యలు తీసుకునేలా వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. అనంతరం ఆసుపత్రి ఆర్ఎంవో మురళి, సూపరింటెంట్ షర్మిలను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు టి %శ్రీ%.భవాని, ఎండి. బేగం, జిల్లా సహాయ కార్యదర్శులు బి.సంగీత, ఏ.వాణి, జిల్లా కమిటీ సభ్యులు మైదం వినోద, ఎస్.కె హసీనా, ఎన్టీఆర్ నగర్ కాలనీ పెద్దలు, కుటుంబ సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల కడుపు కొట్టి దందా చేస్తున్న ప్రధాన ఉపాధ్యాయుడు

### పట్టించుకోని ప్రభుత్వ అధికారులు

కారేపల్లి నీలగిరివార్త ప్రతినిధి



కారేపల్లి మండల పరిధిలోని రేలకాయల పల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు రోజు వారి పెట్టాల్సిన మెనూ పాటించకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు ఈ పాఠశాలకు దూరప్రాంతాల నుండి పేద విద్యార్థులు విద్యను అభ్యసించడానికి ఇక్కడకు వస్తారు అలాంటి పేద విద్యార్థులకు ప్రతిరోజు ఒక విద్యార్థి ఎంత భోజనం పెట్టాలి అలాగే ప్రతిరోజు ఏ ఏ కూరలు పెట్టాలి ఉదయం ఏ టిఫిన్ వరానికి ఎన్ని కోడు గుడ్లు వారానికి ఏ ఏ మాంసాహారం పెట్టాలి ఇలా ప్రతి ఒక్కటి మెనూ రూపంలో రూపొందించారు ప్రతి పాఠశాలలో దీనిని తప్పకుండా పాటించాలని ఆదేశాలను జారి చేశారు ఈ పాఠశాలలో గత మూడు నెలల నుండి సరిగ్గా మెనూ పాటించడం లేదని అక్కడ చదువుకునే విద్యార్థుకు అడగగా మాకు ప్రత్యేకంగా వార్డెన్ లేనందువల్ల మెనూ పాటించడం లేదని తెలుపుతున్నారు వార్డెన్ లేనందున ఇంచార్జ్ ప్రధానోపాధ్యా యుడు వార్డెన్ గా ఉన్నారని అతనికి నచ్చింది పెడతాను ఎవరైనా మెనూ అడిగితే టిసి ఇచ్చి పంపిస్తానని బెదిరి స్తున్నాడు గత మూడు నెలలుగా మాకు గుడ్లు చికెన్ పెడతలేరు పదో తరగతి విద్యార్థులు అడిగితే మీకు పరీక్షలో ఫెయిల్ చేపిస్తా అని బెదిరింపులకు గురి చేస్తున్నారు దీనిపై ప్రభుత్వ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లితండ్రులు తెలియజేస్తున్నారు.

# గంజాయి విక్రయదారులపై ముదిగొండ పోలీసుల కఠిన చర్యలు

ముదిగొండ నీలగిరి వార్త మార్చి 18.



ముదిగొండ: గంజాయి విక్రయాలు, వినియోగంపై పోలీస్ శాఖ నిరంతర నిఘా పెట్టిందని, ఎవరైనా గంజాయి విక్రయించినా లేదా తాగినా క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నట్లు ముదిగొండ సీఐ మురళి హెచ్చరించారు. ముదిగొండ మండలం రాఘవాపురం శివారు యడవల్లి రోడ్డులో ఓ ఖాళీ ప్రదేశంలో గంజాయి విక్రయిస్తున్న నలుగురు యువకులను పోలీసులు పట్టుకున్నారు. విధుల్లో భాగంగా పెట్రోలింగ్ చేస్తుండగా, అనుమానాస్పదంగా కనిపించిన వారిని తనిఖీ చేయగా 500 గ్రాముల గంజాయి (రూ. 25 వేల విలువ), మూడు ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి, నిందితులను అరెస్టు చేసినట్లు సీఐ మురళి తెలిపారు. గంజాయి సరఫరా చెత్తీసుఘడ్ సరిహద్దు నుంచి జరుగుతున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో గుర్తించామని, గంజాయి ముఠాపై మరింత గట్టిగా చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

**ప్రజలు పోలీసులకు సహకరించాలి.**

గ్రామాల్లో గంజాయి విక్రయాలపై ప్రజలు పోలీసులుకు సమాచారం అందించి సహకరించాలని సీఐ మురళి కోరారు. గంజాయి మాఫియాను నిర్మూలించేందుకు పోలీసులు ప్రత్యేక దర్యాప్తు చేపడుతున్నట్లు చెప్పారు.ఈ ఆపరేషన్‌లో అదనపు ఎస్సై కృష్ణ ప్రసాద్, ట్రైనీ ఎస్సై హరిత, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# క్రైమ్ డీసీపీగా బాధ్యతలు చేపట్టిన జనార్దన్



వరంగల్ బ్యూరో నిలగిరి వార్త.

వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్ డీసీపీగా జనార్ధన్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. 1989 ఎస్ఐ బ్యాచ్‌కు చెందిన జనార్ధన్ వరంగల్, ఖమ్మం, సీఐడీ విభాగాల్లో వివిధ హెూదాల్లో పని చేశారు. తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్‌లో అదనపు ఎస్పీగా పని చేస్తున్న జనార్ధన్‌కు డీసీపీగా పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆయన వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్స్ డీసీపీగా నియామకమయ్యారు.

# సీపీ ని మర్యాదపూర్వకంగా కలసిన నూతన క్రైమ్స్ డీసీపీ



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన క్రైమ్ డిసిపీగా బాధ్యతలు చేపట్టిన బి జనార్ధన్ సోమవారం నాడు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు.

# ఇద్దరికి సామాజికసేవ శిక్ష - 31 మందికి జరిమాన

వరంగల్ సిటీ నీలగిరి వార్త.

వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో వరంగల్ సీపీ సంప్రీత్ సింగ్, ట్రాఫిక్ ఏసిపి టి.సత్యనారాయణ పర్యవేక్షణలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడ్డ 33 మంది వ్యక్తులను మెజిస్ట్రేట్ అబ్బోజు వెంకటేశం ముందు హాజరుపరచగా ఆటో డ్రైవర్లు మొహమ్మద్ యాకూబ్ పాషా, గోలి సురేష్ లకు రెండు రోజుల సామాజిక సేవ శిక్ష పడగా వరంగల్ వెటర్నరీ ఆసుపత్రి ప్రొఫెసర్ వద్దకు పంపి, మిగతా 31 మంది వ్యక్తులకు రూ.31,000 జరిమాన విధించినట్లు వరంగల్ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె.రామకృష్ణ తెలిపారు. అంతేగాక డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన ఇద్దరు వ్యక్తులను కోర్టులో హాజరు పరచగా వారికి మెజిస్ట్రేట్ రూ.500/- జరిమాన విధించినట్లు సీఐ రామకృష్ణ వెల్లడించారు.

# సెయింట్ పాల్స్ పాఠశాలలో వైభవంగా పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు ఉత్సవం



భద్రాచలం టౌన్ నీలగిరి వార్త

స్థానిక సెయింట్ పాల్స్ పాఠశాల ఆవరణలో 27 వ బ్యాచ్ అయిన పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వేడుకల ఉత్సవాన్ని నిర్వహించారు,ఈ ఉత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన స్థానిక సి ఐ ఆఫ్ పోలీస్ బి. రమేష్ విద్యార్థులనుద్దేశించి రేపటి భావి భారతంలో మీరు ఉన్నతమైన వ్యక్తిగా ఆదరణ గౌరవం పొందాలంటే విద్యార్థిగా ఎన్నో ఒడిదుడుకులను అధిగమించి లక్ష్య సాధన వైపు ప్రయాణం చేయాలని సూచిస్తూ గత 33 సంవత్సరాలుగా నాణ్యమైన విద్యను అందిస్తూ ప్రపంచవ్యాప్తంగా పలు రంగాల్లో రాణిస్తున్న విద్యార్థులను అందిస్తున్న పాఠశాల యాజమాన్యం అయిన డాక్టర్ కే అబ్రహం మరియు డాక్టర్ కే రాధా మంజరి ను అభినందిస్తూ విద్యార్థులకు వారి భవిష్యత్తు లక్ష్యాలను చేరుకోవాలని ఆశీర్వదించారు. అనంతరం గౌరవ అతిథి అయినా స్థానిక ఎస్ ఐ ఆఫ్ పోలీస్ విజయలక్ష్మి మాట్లాడుతూ నా విజయం - నా హక్కు అనే ఆలోచన ప్రతి విద్యార్థి దృఢంగా పెంపొందించుకొని రాబోయే పరీక్షల్లో విజయం మాత్రమే లక్ష్యంగా సాధించాలని ఎటువంటి పరిస్థితుల్లోనూ వెనకడుగు వేయరాదని విద్యార్థులకు తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలుపుతూ ఆశీర్వదించారు.ఇదే క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డాక్టర్ కే రాధా మంజరి మరియు ప్రిన్సిపల్ డాక్టర్ కే అబ్రహం విద్యార్థులకు 10 పై చిలుకు సంవత్సరం విద్యనభ్యసించి మొదటిగా ఒక ఉన్నతమైన శిఖరాన్ని చేరే మార్గంలో మొదటిసారిగా ఒక పరీక్షను ఎదుర్కోబోతున్న విద్యార్థులకు అన్ని విషయాల్లో విజయం సాధించి తల్లితండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆశీర్వదించారు. మరియు పాఠశాల డైరెక్టర్లయిన ఎస్ రాజేష్ మరియు డాక్టర్ అలీనా శాంతి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి విజయం కేవలం మార్కులు మాత్రమే కాదని ఇది ఒక ప్రత్యేక గుర్తింపుని సూచిస్తూ సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులు అందరినీ అభినందించి ఆశీర్వదించారు.